నగరంలో " గంజాయి పొగలు"

-నిత్యం మత్తులో చిత్తవుతున్న యువత
-పార్కులు,నిర్మానుష్య ప్రాంతాలే అడ్డా
-పీల్చేవారిలో స్కూల్,కాలేజీ విద్యార్థులే అధికం
-వ్యసనంగా మారుతుంటంతో జీవితాలు నాశనం

హైదరాబాద్, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త: సిగరేట్..మద్యపానం విద్యార్థులకు ఫ్యాషన్‌గా మారింది. ఇది చాలదన్నట్లుగా ప్రస్తుతం వారు గంజాయి స్థాయికి చేరుకుంటున్నారు. ఇప్పటికే సిగరేట్ అలవాటు ఉన్నవారు ఆమత్తు చాలదన్నట్లు సిగరేట్‌లోని పొగాకు పదార్థాన్ని తీసేసి దాంట్లో గంజాయి నింపుకుని పీల్చుతున్నారు. పుస్తకాలు పట్టాల్సిన చేతులతో గంజాయి పీలుస్తూ ఆమత్తులో జోగుతున్నారు. అసమయంలో ఎవరైనా ప్రశ్నిస్తే వారికి కొట్టడానికి సైతం వెనకాడటం లేదు. ఎక్కడంటే అక్కడ...ఎప్పుడు కావాలంటే అప్పుడు అందుబాటులో ఉండటంతో గంజాయి వినియోగం రోజురోజుకూ అధికమౌతోంది. యువకులే కాదు..విద్యార్థులు,అమ్మాయిలు సైతం గంజాయి మత్తులో తూగుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఇటీవల నగరంలోని పలుప్రాంతాల్లో దాడులు నిర్వహించిన పోలీసులకు ఒకే రోజు కోటికి పైగా విలువైన గంజాయి దొరికింది. దీన్ని బట్టి నగరంలో గంజాయి వినియోగం ఎంత ఉందో ఇట్టే అర్థమౌతుంది. విద్యార్థులే లక్ష్యంగా కొన్ని ముఠాలు గంజాయిని సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది. వైజాగ్ తదితర ప్రాంతాల నుండి గంజాయిని తీసు కువచ్చి శివారు ప్రాం తాలను అడ్డాలు గా చేసుకుని విద్యార్థులకు,యువకులకు సరఫరా చేస్తున్నారు. దీంతో ఈ మత్తుకు బానిసవుతున్న విద్యార్థు లు డబ్బుల కోసం నేరాల బాట పడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడౌతుంది.ఇటీవల ఎల్బీ నగర్‌లోని వనస్థలిపురంలో గస్తీలో ఉన్నపోలీసుల గంజాయి పీలుస్తున్న ఓయువకుడిని పట్టుకోగా ఇంటర్మీడియట్ చదువుతున్న అతడు గంజాయికి మత్తుకు బానిసై నేరాల బాట పట్టాడని తేలింది. ముఖ్యంగా బస్తీలు,కాలనీల్లోని యువత నగరంలో గంజాయి బాటపట్టి తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇందులో ఇంజనీరింగ్ విద్యార్థులు మొదటి స్థానంలో ఉండగా..ఇంటర్మీడియట్,డిగ్రీ విద్యార్థులు రెండో స్థానంలో ఉన్నారు.

నైట్‌ఔట్ పేరు చెప్పి బయటికి..

మత్తుకు అలవాటు పడిన యువత చాలా మంది తమ ఇండ్లలో నైట్‌ఔట్ పేరు చెప్పి బయటికి వస్తున్నారు. సాధారణంగా తల్లిదం డ్రులు నైట్‌ఔట్ అనగానే స్నేమితులతో చదువుకునేందుకు వెళ్తున్నట్లు భావిస్తున్నారు. కానీ..నైట్‌ఔట్ అంటే గంజాయి తాగిన తర్వాత రోడ్లపై షికారు చేయడం, నిర్మానుష్య ప్రాంతాల్లో రాత్రిపూట ఎవరైనా ఒంటరిగా కనపడితే వారిని దోచుకోవడం చేస్తున్నారు. ఇలా చాలా మంది యువకులు రాత్రి 10 గంటల తర్వాత నిర్మానుష్యంగా ఉండే ప్రాంతాల్లో సంచరిస్తుననట్లు తెలుస్తుంది.

పార్కులు,నిర్మానుష్య ప్రాంతాలే అడ్డాలు..

శివారు ప్రాంతాల్లోని పార్కులు,చెరువులు, గుట్టలను యువత అడ్డాలుగా చేసుకుని అక్కడ గంజాయిని సేవిస్తున్నారు. గంజాయిని సిగరేట్లలో నింపుకుని వాటిద్వారా మత్తును ఆస్వాధిస్తున్నారు. ఆసమయంలో స్థానికులు ఎవరైన వెళ్ళి మీరు ఏం చేస్తున్నారు..అని ప్రశ్నించినా వారిపై ఎదురుదాడికి దిగుతున్నారు. చాలా మంది చదువుకోవడం కోసం నగరానికి వచ్చి..శివారు కాలేజీల్లో చేరి ఆతర్వాత చదువును పక్కన పడేసి గంజాయి దమ్ములను పీలుస్తూ విద్యాభ్యాసాన్ని నాశనం చేసుకుంటున్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కళాశాల విద్యార్థులపై నిరంతరం నిఘా పెడుతూ వారుదారి మళ్లకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది.

ఒక్కసారి పీల్చారంటే...

గంజాయి ఆకును ఒక్కసారి పీల్చామంటే దానికి దూరం కావడం కష్టం. ప్రతి వ్యక్తి శరీరంలో ఆల్కహాల్ ఎంతఅవసరమో అంతే ఉండాలి. అవసరమైన దానికంటే ఎక్కువ డ్రగ్స్‌తీసుకునే వారి ఆయుష్షు రోజురోజుకూ తగ్గిపోతుంది. అంతేకాకుండా సమయానుకూలంగా మత్తుకావాలనే కోరిక పుడుతుంది.ఏదేని మత్తు దొరకని సమయం లో దీనికి అలవాటుపడిన వారు విచక్షణ కోల్పోయి ఎదుటివారిపై దాడి చేసే ప్రమాదం లేకపోలేదు. అంతేకాకుండా సైకోగా మారే అవకాశం ఉంది.

ప్రజావాణి సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

-అధికారులకు జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ఆదేశం

ఫిర్యాదులను స్వీకరిస్తున్న కమిషనర్ ఇలంబర్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త: ప్రజావాణి సందర్భంగా ప్రజల నుండి వచ్చిన విన్నపాల పరిష్కారంలో జాప్యాన్ని సహించేది లేదని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని నగరం నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి విన్నపాలు స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించి అక్కడిక్కడే పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజల సమస్య పరిష్కారానికి అధికారులు విశేష కృషి చేయాలన్నారు. వ్యక్తిగత, సామాజిక సమస్యలపై ఎన్ని రోజుల్లో పరిష్కారం చేస్తారో అర్జీదారునికి లిఖిత పూర్వకంగా సమాధానం పంపించాలని అధికారులను ఆదేశించారు. నగర నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కమిషనర్ తో పాటుగా టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు, అడిషనల్ కమిషనర్ లకు తమ అర్జీలను అందజేశారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 44 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 22, ట్యాక్స్, ఎఫ్.ఏ విభాగాలకు 4 చొప్పున, ఇంజనీరింగ్ (మెయింటెనెన్స్) 3, శానిటేషన్, వెటర్నరీ, ఎస్టేట్స్, హౌసింగ్ విభాగాలకు రెండు ఫిర్యాదుల చొప్పున రాగా, ల్యాండ్ అక్విజిషన్, అడ్మిన్, యు.బి.డి విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో అడిషనల్ కమీషనర్లు శివ కుమార్ నాయుడు, యాదగిరి రావు, గీత రాధిక, అడిషనల్ సి సీ పీ గంగాధర్, ప్రదీప్, వాటర్ వర్క్స్ జిఎం సాయి రమణ, హౌసింగ్ ఎస్ ఈ కృష్ణారావు, ఈ ఈ రాజేశ్వర్ రావు, చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్, ఎస్టేట్ ఆఫీసర్ ఉమా ప్రకాష్, వాల్యూయేషన్ అధికారి మహేష్ కులకర్ణి, ఓఎస్ డి అనురాధ, ఏ ఎం సీ లు ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా కదంతొక్కిన ప్రజాసంఘాలు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా ఆందోళనలు తీవ్రతరం అవుతున్నాయి. ఇందులో భాగంగా ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో సిపిఎం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం జరిగింది. కేంద్రం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని,కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు, ఆదానీ, అంబానీలకు అనుకూలంగా ఉందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు (సీసీఏం) నాగయ్య తెలిపారు. సిటీ కమిటీ కార్యదర్శి ఏం.వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్యఅతిథిగా నాగయ్య పాల్గని మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందన్నారు. రైతులకు, కార్మికులతోపాటు పేద ప్రజానికానికి ఈ బడ్జెట్ వ్యతిరేకంగా ఉందన్నారు. వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధించారన్నారు. ప్రభుత్వ సంస్థలను నిర్విర్యం చేసి, ప్రయివేటీకరణకు పెద్దపీట వేయాలని కేంద్రం చూస్తోందన్నారు. బీమా రంగంలో 100శాతం ఎఫ్‌డీఐలు తీసుకురావాలని బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం దారుణమన్నారు. తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన కేంద్రాన్ని గద్దెదించాలన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు చేసిందేమీలేదని, రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా తేలేని అసమర్థులన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రం అనే హామీలను ఇచ్చారని, ఆ విభజన హామీల గురించి ఒక్క హామీ ఈ బడ్జెట్‌లో ప్రస్తావించలేదన్నారు. ఇప్పటికైనా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులను రాబట్టాని బీజేపీ ఎంపీలకు సూచించారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కమిటీ చైర్మెన్ డీజీ నర్సింహ రావు మాట్లాడుతూ తెలంగాణకు జరిగిన అన్యాయం మీద సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. అఖిలపక్షంలో అందరినీ కలుపుకుని తెలంగాణకు జరిగిన అన్యాయంపై పోరాడాలన్నారు. అవసరమైతే తెలంగాణ బంద్‌ను నిర్వహించి ఢిల్లీలోని మోడీ ప్రభుత్వం కండ్లు తెరిపించాలన్నారు. ముషీరాబాద్ నగర కమిటీ కార్యదర్శి ఆర్. వెంకటేష్ వందన సమర్పణ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, కేంద్ర, నగర నాయకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గన్నారు.

ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో నిరసన తెలుపుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు

షాప్‌లో దొంగతనం చేసిన నిందితుల అరెస్ట్

బేగంపేట ఫిభ్రవరి 3,ప్రభాతవార్త

వివరాలు వెల్లడిస్తున్న మహంకాళీ ఎసిపి సర్ధార్ సింగ్.

తన కుమారిడి ఎంబీబీఎస్ సీటు కోసం తండ్రి దాచుకున్న సొత్తును దొంగలు అపహరించుకుపోయిన కేసును మహంకాళీ పోలీసులు 24 గంటల్లోనే ఛేదించి నిందితులను కటకటాల్లోకి నెట్టారు. చోరీకీ పాల్పడిన అంతర్ రాష్ట్ర ముఠా సభ్యులను చాకచక్యంగా పట్టుకుని రూ 28.62లక్షల నగదును స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు మహంకాళీ ఏసీపీ సర్ధార్ సింగ్ వెల్లడించారు. ఓల్డ్ బోయిగూడలోని దీప్ ఇంజనీరింగ్ కంపెనీలో రెండు రోజుల క్రితం అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా సభ్యులు రాత్రి వేళ షట్టర్ తాళాలు పగులగొట్టి దుకాణం లోకి ప్రవేశించి లాకర్‌లో దాచి ఉన్న రూ 30లక్షల నగదును అపహరించుకుని పారిపోయారు.బీహార్‌కు చెందిన ప్రధాన నిందితుడు మురళీధర్ మోహన్‌లాల్,ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన చంద్రభాన్ పటేల్,ఉదయ్ రాజ్ సింగ్‌లు గత ఐదు సంవత్సరాలుగా మహారాష్ట్ర నుండి బట్టలను తీసుకుని వచ్చి జనరల్ బజార్‌లో విక్రయించేవారని పోలీసులు తెలియజేసారు.ఈ నెల 1వ తేదీ రాత్రి సమయంలో దీప్ ఇంజనీరింగ్ కంపెనీలో చోరీ చేసేందుకు సితార లాడ్జిలో పథకాన్ని రూపొందించుకున్నారని పోలీసులు వెల్లడించారు.చోరీ కేసులో ప్రధాన నిందితుడు మురళీధర్ మోహన్‌లాల్ కీలక సూత్రధారిగా వ్యవహరిస్తూ చంద్రబాన్ పటేల్ ,ఉదయ్ రాజ్ సింగ్‌లతో దొంగతనం చేయించినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.తన కొడుకు వైద్యకోర్సు కోసం దుకాణంలలోని లాకర్ లో దాచుకున్న సొత్తు అపహరణకు గురికావడంతో దీప్ ఇంజనీరింగ్ కంపెనీ యజమాని మహంకాళీ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేసి నిందితులను పట్టుకుని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలియజేసారు.ఈ సమావేశంలో ఇన్స్‌పెక్టర్ పరుశురాం,ఎస్సై గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో "టౌన్‌ప్లానింగ్ " ప్రక్షాళన..!

-ప్రజావాణిలో అత్యధికంగా ఫిర్యాదులు రావడంతో కమిషనర్ సీరియస్
-ఇప్పటికే పలుమార్లు హెచ్చరించినా తీరుమార్చుకోని అధికారులు
-త్వరలో పలువురు ఆఫీసర్లకు స్థానచలనం జరిగే అవకాశం

హైదరాబాద్, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త: టౌన్‌ప్లానింగ్ విభాగంపై తరుచూ అక్రమ నిర్మాణాలు, ఇతర అక్రమాలకు సంబంధించిన ఫిర్యాదులు రావటంతో ఈ విభాగం మొత్తాన్ని ప్రక్షాళన చేయాలని కమిషనర్ ఇలంబర్తి భావిస్తున్నట్లు తెలుస్తుంది. జిహెచ్ఎంసి ఇలంబర్తి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజావాణిలో ఎక్కువ ఫిర్యాదులు టౌన్ ప్లానింగ్ పై రావటంతో సంబంధిత విభాగాధిపతిని పనితీరును సమీక్షించుకోవాలని పలుమార్లు సూచించినా సదరు అధికారి పెద్దగా పట్టించుకోకపోవటంతో వీలైనంత త్వరగా ప్రక్షాళన చేసేందుకుసిద్ధమైనట్లు తెలుస్తుంది. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ లో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న సెక్షన్ ఆఫీసర్ మొదలుకుని చీఫ్ సిటీ ప్లానర్ వరకు అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈవిభాగంలో కేవలం 137 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. అయితే టౌన్ ప్లానింగ్‌లో పూర్తి స్థాయి విధి నిర్వహణ కోసం దాదాపు 430 మంది సిబ్బంది అవసరం కాగా అవసరమైన సిబ్బంది లో కేవలం మూడో వంతు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు, ఇప్పుడే ప్రక్షాళన చేస్తే ఏమైనా ఇబ్బందులు ఎదురవుతాయా అన్న విషయంలో కమిషనర్ తర్జన భర్జన లో ఉన్నట్లు తెలుస్తుంది. ఏదీ ఏమైనప్పటికి ఈవిభాగాన్ని మరికొద్దిరోజుల్లో ప్రక్షాళన చేయాల్సిందేనని కమిషనర్ భావిస్తున్నట్లు తెలుస్తుంది.

హైదరాబాద్ వార్త

ప్రజలకు అహ్లాదకర వాతావరణం కల్పించేందుకు కృషి

-జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్
-రూ. 10.09 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త: జీహెచ్ఎంసీ పరిధిలో అహ్లాదక వాతావరణం కల్పించేందుకు పెద్ద ఎత్తున బ్యూటిఫికేషన్, పార్కుల అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం పంజాగుట్ట ఎన్.ఎఫ్.సి జంక్షన్ వద్ద రూ.10.09 కోట్ల వ్యయంతో చేపట్టి వివిధ అభివృద్ధి పనులను మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి లతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. జూబ్లీహిల్స్ రోడ్ నెం.10 లో రూ. 32 లక్షలతో చిల్డ్రన్ లెర్నింగ్ అండ్ ప్లే పార్కు, రూ. 2.82 కోట్లతో ఎన్.ఎఫ్.సి జంక్షన్ అభివృద్ధి, రూ. 3.80 కోట్లతో పంజాగుట్ట ఫ్లైఓవర్ బ్యూటిఫికేషన్, రూ.3.15 కోట్లతో సోమాజిగూడ జంక్షన్ అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నగర ప్రజలకు అహ్లాదకర వాతావరణం కల్పించేందుకు జీహెచ్ఎంసీ వ్యాప్తంగా జంక్షన్ల అభివృద్ధి, ఫ్లైఓవర్ల కింద వర్టికల్ గార్డెన్ ల ఏర్పాటు, భావితరాలకు స్ఫూర్తి నిచ్చే విధంగా పెయింటింగ్ వేయడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను మరింత పెంపొందించే విధంగా జంక్షన్లను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. త్రాగునీరు, వీధి దీపాలు, శానిటేషన్ సమస్యలను ఎప్పటికప్పుడు రివ్యూ చేసి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నగరంలో నీటి సరఫరా మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని నగర ప్రజలు సూచనలు సలహాలు ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ... నగరంలో బ్యూటిఫికేషన్ పనులతో పాటు శానిటేషన్ ను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భవన నిర్మాణ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా ఎన్ ఫోర్స్ మెంట్ విభాగంతో గట్టి నిఘా ఏర్పాటు చేసి నివారించడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు సుమారు 42 లక్షల రూపాయలను ఫలాన్ వేయడం జరిగిందని తెలిపారు. కమర్షియల్ కాంప్లెక్స్, వ్యాపార సముదాయాల వద్ద డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జీవీపీలను శాశ్వతంగా తొలగించేందుకు బిన్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిల సహకారంతో శానిటేషన్ పై ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, సోమాజీగూడ కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్, ఎస్.ఇ రత్నాకర్, ఈఈ లు విజయ్ కుమార్, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

టెస్ట్ డ్రైవింగ్ చేస్తామని బైక్‌ల దొంగతనం..

వివరాలు వెల్లడిస్తున్న డిసిపి సురేష్ కుమార్

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

ఒఎల్ఎక్స్ యాప్‌తో టెస్ట్ డ్రైవింగ్ చేస్తామని ముగ్గురు యువకులు బైక్‌లను దొంగతనం చేసిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సోమవారం బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల మేరకు సెకండ్ హ్యాండ్ ద్విచక్ర వాహనాలు విక్రయించే ఒఎల్ఎక్స్ యాప్‌ను ఆసరాగా చేసుకుని, టెస్ట్ డ్రైవ్ చేస్తామని, నమ్మించి బైకులను దొంగిలించే ముగ్గురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేశామని తెలిపారు. నిందితులపై మియాపూర్, బాచుపల్లి, జగద్గిరి గుట్ట, కెపిహెచ్‌బి పోలీస్ స్టేషన్ పరిధిలలో కేసులు ఉన్నట్లు వెల్లడిం చారు. వారి వద్ద నుండి ఆరు ద్విచక్ర వాహనాలు స్వాదీనం పరుచుకుని నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని డిసిపి పేర్కొన్నారు.

ప్రిజం పబ్ కాల్పుల కేసులో బత్తుల ప్రభాకర్ స్నేహితుల విచారణ

గచ్చిబౌలి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

గచ్చిబౌలి ఐటి కారిడార్‌లో ఉన్న ప్రీజం పబ్ వద్ద పట్టుకునేందుకు వెళ్లిన పోలీసులపై కాల్పులు జరిపిన బత్తుల ప్రభాకర్ స్నేహితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ప్రీజం పబ్ కాల్పుల ఘటన సమయంలో ప్రభాకర్ ఇద్దరు స్నేహితులు అక్కడి నుంచి పారిపోయినట్లు తెలుసుకున్న గచ్చిబౌలి పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని వివరాలు ఆరా తీస్తున్నారు. శనివారం సీసీఎస్ పోలీసులపై కాల్పులు జరిపిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్ ఉదంతం సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. గత కొన్ని సంవత్సరాలుగా దొంగతనాలు, దోపిడీలు చేసి పోలీసుల నుంచి తప్పించుకు తిరుగుతున్న మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్‌ను అరెస్టు చేసేందుకు మాదాపూర్ సిసిఎస్ పోలీసులు ప్రీజం పబ్‌కు వెళ్లగా, పోలీసులపై బత్తుల ప్రభాకర్ కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో సిసిఎస్ మాదాపూర్ హెడ్ కానిస్టేబుల్ వెంకట్‌రెడ్డి పాదం నుంచి బుల్లెట్ దూసుకువెళ్లి గాయపడ్డాడు. కాల్పుల అనంతరం మిగిలిన పోలీసులు, పబ్ బౌన్సర్లు కలిసి బత్తుల ప్రభాకర్‌ను అదుపులోకి తీసుకోగా, గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా కాల్పులకు ముందు స్కోడా కారులో పబ్ వద్ద డ్రాప్ చేసిన స్నేహితుడు రంజిత్, మరో యువకుడు రోహిత్‌లను గచ్చిబౌలి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాల్పుల అనంతరం వీరు ఇద్దరు ప్రీజం పబ్ వద్ద నుంచి పారిపోయినట్లు పోలీసులు తెలుసుకున్నారు. వీరిని బత్తుల ప్రభాకర్ ఏవిధంగా ఉపయయోగించుకున్నాడు, తాను చేసిన చోరీలలో వీరిని భాగస్వాములను చేశాడా అనే విషయాలపై వీరిని విచారిస్తున్నారు. వీరితో పాటు మిగిలిన స్నేహితుల వివరాలు సేకరిస్తున్నారు. కాల్పులు జరిగిన ప్రీజం పబ్‌తో పాటు స్కోడా కారు సరీ ్వసింగ్ సెంటర్, నార్సింగిలోని ప్రభాకర్ నివాసం ఉంటున్న పరిసరాలు, ఐటి కారిడార్ పరిధిలోని పలు పబ్‌ల వద్ద ఉన్న సిసి కెమెరాలను సైతం పోలీసులు పరిశీలిస్తున్నారు.

మీర్‌పేట్‌లో చెయిన్ స్నాచింగ్

సరూర్‌నగర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

షాపులో ఉన్న ఓ వృద్ధురాలి మెడలో నుండి రెప్పపాటులో బంగారు గొలుసును తెంపుకొని గుర్తు తెలియని వ్యక్తి మోటార్ సైకిల్‌పై పారిపోయాడు. ఈ సంఘటన నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం మీర్‌పేట్ టిఎస్ఆర్ నగర్‌లో స్థానికురాలైన ఉడుతల యాదమ్మ (65) అనే వృద్ధురాలు కాలనీలో చిన్నపాటి వస్త్ర దుకాణం నడుపుతున్నది. అయితే రోజూ మాదిరిగానే సోమవారం ఉదయం షాపును తెరిచి శుభ్రం చేసి కూర్చొని ఉండగా ముసుగు ధరించి వచ్చిన ఓ వ్యక్తి ఆమె ముఖంపై ఏదో ద్రావణం చల్లి మెడలోని గొలుసును తెంపుకునే ప్రయత్నం చేశాడు. దీంతో ఆమె పెనుగులాడగా చివరకు అగంతకుడు దాదాపు ఐదు తులాల బంగారు గొలుసును లాక్కొని మోటార్ సైకిల్‌పై పారిపోయాడు. ఈ మేరకు బాధితురాలు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా సోమవారం రోజే తుర్కయాంజాల్, ఆదిభట్ల ప్రాంతాల్లో కూడా చెయిన్ స్నాచింగ్‌లు జరిగినట్లు సమాచారం.

ముషీరాబాద్‌లోని సరస్వతి దేవి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా పిల్లలతో అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు

ఢిల్లిలో రిపబ్లిక్ డే లో పాల్గొన్న విద్యార్థులు రాజభవన్‌లో ప్రదర్శన చేస్తున్న దృశ్యం

బిజెపి జిల్లా అధ్యక్షుల నియామకం

-హైద్రాబాద్ సెంట్రల్ అధ్యక్షుడిగా లంకల దీపక్‌రెడ్డి
-మహంకాళీ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడిగా గుండగోని భరత్‌గౌడ్

దీపక్‌రెడ్డి,

భరత్‌గౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:

హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా లంకల దీపక్‌రెడ్డి, మహంకాళీ సికంద్రాబాద్ జిల్లా అధ్యక్షులుగా గుండగోని భరత్‌గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు సోమవారం బిజెపి రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ వీరి పేర్లను ప్రకటించారు. ఇంతకుముందు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్.గౌతమ్‌రావు పనిచేయగా ..ఇప్పుడు దీపక్‌రెడ్డి నియమితులయ్యారు. అలాగే ఇదివరకు సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడిగా శ్యాంసుందర్‌గౌడ్ పనిచేయగా ఇప్పుడు భరత్‌గౌడ్ నియమితులయ్యారు. బిజెపి అధిష్టానం పార్టీలో యువతకు అవకాశం కల్పించలన్న నిర్ణయం మేరకు వీరికి అవకాశం కల్పించారు. ఇదివరకు జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన ఎన్‌గౌతమ్‌రావు సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీలో కీలకబాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. కాగా దీపక్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఈసంర్భంగా నూతనంగా నియమితులైన దీపక్‌రెడ్డి మాజీ అధ్యక్షుడు గౌతమ్‌రావును మర్యాదపూర్వంగా కలిశారు.

నేత్రపర్వంగా స్వామివారి శాంతికల్యాణ మహోత్సవం

కల్యాణమహోత్సవం నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: శ్రీశృంగేరి జగద్గురు మహాసంస్థానం, శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆర్టీసిక్రాస్‌రోడ్స్ పంచముఖ ఆంజనేయ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారి శాంతికల్యాణ మహోత్సవం సోమవారం నేత్రపర్వంగా సాగింది. ఆలయం ధర్మాధికారి కళావిఎస్.జనార్దనమూర్తి, సీఈవో పి.ఎ.మురళీ ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతున్నాయి. ఉదయం సుప్రభాతం, విష్ణుసహస్రనామ స్తోత్రపారాయణాలు, నిత్యహోమం, బలిహరణం శాస్త్రోక్తంగా వేదపండితులు నిర్వహించారు. కల్యాణం అనంతరం అన్నసమారాధన జరిగింది. సాయంత్రం సంగీత కార్యక్రమం పూర్తయిన అనంతరం విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణాలు, నిత్యహోమం, బలిహరణం, శ్రీవారి గరుడోత్సవ వేడుక జరిగింది. కాగా 4న ఉదయం ఆరున్నర గంటలకు సుప్రభాతం, విష్ణుసహస్రనామపారాయణాలు, అర్చన, నివేదన, నీరాజనం, మంత్రపుష్పం, భక్తులకు తీర్థప్రసాద వితరణ, మహాపూర్ణాహుతి, బలిమరణ, కోట్నాల వసంతోత్సవం, చక్రస్నానం ఉంటుంది. సాయంత్రం ఐదున్నర గంటలకు తిరిగి విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణం, ధ్వజ అవరోణ, మూగబలి, ద్వాదశ ప్రదక్షిణములు, పవళింపు సేవ, రుత్విక్ సన్మానం ఉంటుంది.

కొత్త ఆఫీస్‌ను ప్రారంభించిన సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మహంతి

ఆఫీస్‌ను ప్రారంభిస్తున్న అవినాష్ మహంతి

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త
పేట్ బషీరాబాద్‌లో సోమవారం సైబరాబాద్ పోలీసు కమీషనర్ అవినాష్ మహంతి ముఖ్య అతిథిగా విచ్చేసి కొత్త ఆఫీస్‌ను ప్రారంభించారు. తదుపరి పేట్ బషీరాబాద్ పియస్ పరిదిలో గల 127 సిసిటివి కెమరాలను, డిసిపి, మేడ్చల్ కాన్ఫరెన్స్ హాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యకమంలో డీసీపీ మేడ్చల్ కోటి రెడ్డి, ఎ డీసీపీ పురుషోత్తమ్, పేట్ బషీరాబాద్ ఏసిపి రాములు, మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, ఇన్స్‌పెక్టర్, ఎస్ఐ లు పాల్గొన్నారు.

ప్రజలంతా సంతోషంగా ఉండాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త
కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరుని పా కటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. సోమవారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ కొండపై భక్తులచే పూజలు అందుకుంటున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం గరుడ వాహనంపై నిర్వహించిన స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు బాబుగౌడ్, శశిధర్, జైహింద్, మెట్ల శీను, బండ మహేందర్, అంజనేయులు యాదవ్, వెంకటేష్, దాసు, సుధాకర్, జయకృష్ణ, మహేష్, విఠల్, పాపిరెడ్డి, అజం తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు త్వరలో ప్రభుత్వం తీపికబురు

-నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉపేందర్ రెడ్డి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో నిరుద్యోగులకు తీపికబురు అందించబోతోందని నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆకాంక్షించారు. ప్రభుత్వం అతి త్వరలో ఉద్యోగ నోటిఫికేషన్ ప్రకటించబోతోందని, విద్యార్థులు కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం పొందాలని అన్నారు. నగర గ్రంథాలయ సంస్థలో సోమవారం వసంత పంచమి సందర్భంగా సంస్థ చైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి పి.పద్మజ గ్రంథాలయ ఆవరణలో ఉన్న సరస్వతి అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు అన్న ప్రసాదం, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ అసిస్టెంట్ అవినాష్, వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, రామ్మోహన్, సుఖేష్, మహేందర్, ముత్యం, యాదమ్మ విద్యార్థినీ, విద్యార్థినులు సరస్వతి అమ్మవారి పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది వచ్చే సంవత్సరం లోపల విద్యార్థుల అందరికీ ఉన్నత పదవిలో ఉండాలని చైర్మన్ ఉపేందర్ రెడ్డి ఆకాంక్షించారు. అమ్మవారి కటాక్షం తప్పనిసరిగా విద్యార్థుల పైన ఉంటుందన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ విద్యార్థులు పోటీ పరీక్షలలో సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు.

కష్టపడి పనిచేస్తే గుర్తింపు తప్పక లభిస్తుంది

-బిజెపి మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్

భరత్‌గౌడ్‌ను సత్కరిస్తున్న అడిక్‌మెట్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు సాయికృష్ణయాదవ్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: కష్టపడి పనిచేస్తే గుర్తింపు తప్పక లభిస్తుందని, అది బిజెపి పార్టీలోనే సాధ్యమని బిజెపి మహంకాళి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన గుండగౌని భరత్ గౌడ్ అన్నారు. సోమవారం అడిక్‌మెట్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ నూతనంగా అధ్యక్షుడిగా నియమితులైన భరత్‌గౌడ్‌ను కలిసి సత్కరించారు. బిసివర్గాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే పార్టీ ఒక్క బిజెపి పార్టీలోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.శేషసాయి పాల్గొన్నారు.

అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న టీవీఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టీ.వంశీకృష్ణ రెడ్డి

వసంత పంచమి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

వసంత పంచమి సందర్భంగా అంగన్‌వాడి బాలబాలికలకు నోట్ పుస్తకాలను అందచేస్తున్న దృశ్యం

భక్తులతో కిటకిటలాడిన సరస్వతి అమ్మవారి ఆలయం

వైభవంగా వసంత పంచమి వేడుకలు

టీవీఆర్ మోడల్ హై స్కూల్స్‌లో
జీడిమెట్ల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : సత్యవాణి విద్యా నికేతన్ ఎస్.ఆర్. ఎస్సార్ నాయక్ నగర్, టీవీఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ నందు సోమవారం వసంత పంచమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగానే టీవీఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టీ.వంశీకృష్ణ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డిల చేతుల మీదుగా పూజ చేసి అనంతరం విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చేశారు. వసంత పంచమి సందర్భంగా అధ్యాపక బృందానికి, విద్యార్థిని విద్యార్థులకు వారు శుభాకాంక్షలు తెలిపారు.

న్యూ లిటిల్ లిల్లీ హైస్కూల్లో
పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ డివిజన్ జీడిమెట్ల గ్రామంలోని న్యూ లిటిల్ లిల్లీ హైస్కూల్లో సోమవారం వసంత పంచమి వేడుకలు చైర్‌పర్సన్ మంజులాప్రకాశ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీ హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు పాటలు, స్తోత్రాలతో అమ్మవారిని స్తుతించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మంజులా ప్రకాశ్ శ్రీ మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతీ దేవి పుట్టిన రోజు అయిన వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ రోజున అమ్మవారిని భక్తితో కొలిస్తే కరుణా కటాక్షాలు మెండుగా ఉంటాయన్నారు. చిన్నారులకు అమ్మవారి సన్నిధిలో అక్షరాభ్యాసం చేయిస్తే జ్ఞానవంతులుగా ఎదుగుతారన్నారు. విద్యార్థులకు సరస్వతీ మాత దయతో మంచి, క్రమ శిక్షణ అలవడాలని కోరుకుంటూ విశేషమైన ఈ రోజు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాల ఆవరణలో సరస్వతీ మాత విగ్రహం ఏర్పాటు చేసి 20 ఏండ్లు పూర్తయిందని, అప్పటి నుంచి ప్రతి ఏటా వసంత పంచమి వేడుకలు నిర్వహిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులకు ఆధ్యాత్మికతను పంచుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు చిన్నారులకు వారి తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేయించుకున్నారు.

పురానాపూల్ స్వామి వివేకనందనగర్‌లో
అప్జల్‌గంజ్,ఫిబ్రవరి 3ప్రభాతవార్త: వసంత పంచమిన్ని పురస్కరించుకుని పురానాపూల్ స్వామివివేకనందనగర్‌లోని అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు మహాత్మాజ్యోతి రావుపూలే యువ మంచ్ ఆధ్వర్యంలో నోట్‌బుక్‌లను, పెన్సిలను అందచేశారు. ఈకార్యక్రమంలో మంచ్ యువజన రాష్ట్ర అధ్యక్షులు కె.ఎం గురుచరణ్, పి.మహేందర్, బద్రి, మాణిక్‌రావు,అంగన్‌వాడి టిచర్ దుర్గమ్మ పాల్గొన్నారు.

ముషీరాబాద్ జ్ఞానసరస్వతి ఆలయంలో
చిక్కడపల్లి,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: జగద్గురు శంకరాచార్య దక్షణామ్నాయ శ్రీశృంగేరి శారదా పఠాధీశ్వర శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య వర్యేత్యాది సకలబిరుదావళి విరాజిమానులు, అనంత విభూషిత భారతీతీర్థ మహాస్వామి, విధుశేఖర భారతీ స్వామివారి అనుగ్రహంతో శ్రీ శృంగేరి జగద్గురు మహాసంస్థానం ఆధీనంలో నిర్వహింపబడుతున్న ముషీరాబాద్‌లోని జ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయంలో పవిత్రమైన వసంత పంచమి వేడుకలు సోమవారం అంగరంగ వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయం ధర్మాధికారి కళావిఎస్.జనార్దనమూర్తి, సీఈవో, అడ్మినిస్ట్రేటర్ పిఎ. మురళీ ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మవారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో అమ్మవారి విశేష పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి సన్నిదిలో తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఆలయం ప్రాంగణంలో అక్షరాభ్యాసం చేయించారు. ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయం కిటకిటలాడింది. ఆలయంలో ఉదయం అష్టోత్తర పూజలు, అక్షరాభ్యాసాలు, శ్రీసరస్వతి హోమం కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాత్రి అమ్మవారి వాహనసేవ నేత్రపర్వంగా సాగింది.

కథక్ నాట్యగురువు రాఘవరాజ్‌భట్‌కు జాతీయ తులసి సమ్మాన్ పురస్కారం ప్రదానం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ కథక్ నాట్యగురువు రాఘవరాజ్ భట్‌కు జాతీయ ప్రతిష్టాత్మక తులసి సమ్మాన్ పురస్కారం లభించింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం సాంస్కృతికశాఖ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతీయేటా వివిధరంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులను గుర్తించి గౌరవించే జాతీయ పురస్కారం తులసి సమ్మాన్‌కు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి రాఘవరాజ్ భట్ ఎంపిక కావడం విశేషం .... గర్వకారణం. ఈ మేరకు రాఘవరాజ్ భట్‌ను తులసి సమ్మాన్ జాతీయ పురస్కారంతో మధ్యప్రదేశ్ గవర్నర్ మంగుభాయ్ సి.పటేల్ ఘనంగా సత్కరించారు. భారత్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ ద్వారా జానపద కళలకు భట్ అందిస్తున్న సేవలకుగాను ఈ పురస్కారం లభించింది. తెలుగు జానపద కళాబ్రహ్మ డా. గోపాల్‌రాజ్ భట్ వారసుడుగా ఆయన భారతీయ జానపద కళలను పరిరక్షిస్తూ పరివ్యాప్తి చేస్తూ విశేష సేవలు అందిస్తున్నారు. మహబూబ్‌నగర ప్రభుత్వ సంగీత నృత్యకళాశాలలో ప్రత్యేక అధికారిగా కొనసాగుతున్నారు. కథక్, జానపద కళలకు అంకితమై జాతీయ అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు పొందారు. పద్మవిభూషణ్ పండిట్ బిర్జు మహారాజ్ దగ్గర శిష్యరికం చేసి ఉత్తరాది కథక్ నృత్యాన్ని దక్షిణాది రాష్ట్రాల్లో విస్తృత ప్రాచుర్యం కల్పించారు. భట్ భార్య మంగళభట్ కూడా ప్రముఖ కథక్ నాట్యగురువుగా అంతర్జాతీయ గుర్తింపు తెచ్చుకున్నారు. వీరిరువురు ఆర్టిస్టిక్ డైరెక్టర్లుగా, కథక్ గురువులుగా కేంద్ర సంగీత నాటక అకాడమీ, సిసిఆర్‌టి, ఐసిసిఆర్ సంస్థల గుర్తింపు పొందిన గత మూడున్నర దశాబ్దాలుగా వేలాది ప్రదర్శనలు ఇచ్చారు. తన తండ్రి గోపాల్‌రాజ్ భట్‌కు ఈ పురస్కారం అంకితం చేస్తున్నానని, ఆయనకు ఇచ్చిన మాటప్రకారం కళారంగానికి అంకితమై కళల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తున్నట్లు తన స్పందనలో రాఘవరాజ్ భట్ తెలిపారు.

మధ్యప్రదేశ్ గవర్నరు మంగుభాయ్ నుండి తులసి సమ్మాన్ పురస్కారం అందుకుంటున్న రాఘవరాజ్ భట్

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

-ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్



పూజలు నిర్వహిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:
ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత నెలకొంటుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సాయిబాబా దేవాలయం 27వ వార్షికోత్సవం, వసంత పంచమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముఠాగోపాల్, బిఆర్ఎస్ యువనేత ముఠా జయసింహ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఠాగోపాల్ మాట్లాడుతూ వసంత పంచమిని సరస్వతీ పూజ అని కూడా పిలుస్తారని, ఇది వసంత రాకను సూచించే ముఖ్యమైన పండుగ అని అన్నారు. జ్ఞానాన్ని అందించే దేవి సరస్వతి అమ్మవారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ రామ్మోహన్రావు,వ్యవస్థాపక వైస్ చైర్మన్ పెద్దళ్ల గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ధర్మరాజు గౌడ్ పూజా కార్యక్రమాలను పర్యవేక్షి ంచారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ దీన్ దయాల్ రెడ్డి, టెంపుల్ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ వాహనాలు అందించి కార్మికులకు లబ్ది చేకూరుస్తున్నాం

- నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి

కంపెనీ అధికారులతో మాట్లాడుతున్న నార్సింగి మున్సిపల్ కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి.

నార్సింగి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపల్ పరిధిలో పని చేస్తున్న చెత్త సేకరణ కార్మికులకు 50.శాతం సబ్సిడీ కింద వాహనాలను ఇప్పించి, లబ్ది చేకూరుస్తున్నామని కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద చెత్త సేకరణ కార్మికులు, 50.శాతం సబ్సిడీపై వాహనాలను ఇచ్చే కాం-అవిధ కంపనీసౌత్ ఇండియ ఇంచార్జి చిన్ని కృష్ణ, అరుణలు కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డితో చర్చించారు. ఎస్‌యువై స్కీం కింద పారిశుద్య కార్మికులకు ఆటోలు, సెప్టిక్ ట్యాంకర్లు, జేసీబీలను 50.శాతం సబ్సిడీ కింద పంపిణీ చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ విషయంను కార్మికులందరికి అధికారులు తెలిపారు. ఆసక్తి ఉన్న కార్మికులు అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకుంటే వాహనాలు అందజేసేందుకు సిద్దంగా ఉన్నామని, అధికారులు వివరించారు. ఈ కార్యయక్రమంలో నార్సింగి మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ లచ్చిరాం, , స్టేట్ కోఆర్డినేటర్ మల్లేష్ రాజు, దేవందర్, కార్మికులు తదిరతరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సైన్సు రంగాలలో చురుకుగా పాల్గొనాలి

కార్యక్రమంలో పాల్గొన్న కాట్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ మహ్మద్ అన్వర్

చార్మినార్,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతో పాటు సైన్సు రంగాలలో చాలా చురుకుగా పాల్గొనాలని కాట్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ మహ్మద్ అన్వర్ అన్నారు. పాతబస్తీ కిషన్‌బాగ్‌లోని ఎంఎ ఐడియల్ హైస్కూల్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో మహ్మద్ అన్వర్ మాట్లాడుతూ కాట్ అకాడమీ నిర్వహించిన పోటీ పరీక్షలలో మలేషియాలోని అంతరిక్ష కేంద్రాన్ని చూడటానికి పలు పాఠశాలలకు చెందిన 13 మంది విద్యార్థులు,బెంగుళూరులోని ఇస్రో సెంటర్,సైన్సు మ్యూజియంను తిలకించటానికి 120 మంది,అహ్మదాబాద్‌లోని సైన్సు నగరాన్ని చూడటానికి 30 విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఎంఎ ఐడియల్ పాఠశాలకు చెందిన యాస్మిన్ ఖానంతో పాటు మరో ముగ్గురు బాలికలు కాట్ అకాడమీ పోటీ పరీక్షలలో విజయం సాధించారని,నలుగురు బాలికలను ఆయన అభినంధించారు. విజయం సాధించిన విద్యార్థులను కాట్ అకాడమీ తరుపున తమ సొంత డబ్బులతో అంత రిక్ష పరిశోధన కేంద్రాలు,సైన్సు మ్యూజియంలను తిలకించటానికి తీసుకెళ్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నుజాహత్ సుల్తానా, విద్యార్థులు పాల్గొన్నారు.

నగర సమస్యల పై ప్రత్యేక దృష్టి : మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ

హైదరాబాద్, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:
నగర సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించినట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ అన్నారు. నగరంలో పలు వార్డులో సమస్యలు తెలుసుకొని అక్కడిక్కడే పరిష్కారం చేయుటకు జోనల్ లోని ఆయా విభాగాల ఉన్నతాధికారులతో పాటు సంబంధిత కార్పొరేటర్ లతో కలిసి శానిటేషన్, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ, కాలనీలలో దీర్ఘకాలిక సమస్యల పై దృష్టి సారించి అవసరమైన మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇప్పటికీ వరకు సుమారు 15 వార్డులలో పర్యటించి వివిధ సమస్యలతో పాటు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా నిధులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సోమవారం హఫీజ్ పేట్ లోని పలు కాలనీలలో మేయర్ పర్యటించి శానిటేషన్, కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మేయర్ ఆర్టీసీ కాలనీలో శానిటేషన్, కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని, రోడ్డు వెడల్పు, స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ, పార్కు అభివృద్ధికి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నలగండ్ల చెరువులో సిఅండ్ వేస్ట్ తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు అభివృద్ధికి సి ఎస్ ఆర్ పద్ధతిలో చేస్తున్న నేపథ్యంలో రాంకీ వాళ్ళు వ్యర్థాలను తీసుకొని పోవడం లేదని అందుకు వెంటనే రాంకీ ప్రతినిధులతో మాట్లాడి వ్యర్థాల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నవోదయ కాలనీ సివరేజ్ వాటర్, సెంట్రల్ యూనివర్సిటీ నుండి వరద నివారణకు చేపట్టే పనులను మేయర్ పరిశీలించారు. మేయర్ వెంట కార్పొరేటర్ పూజిత, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, సిఈ భాస్కర్ రెడ్డి, జోనల్ ఎస్ఈ శంకర్ నాయక్, డిసి ముకుందా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హఫీజ్‌పేట్‌లో పర్యటిస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ

అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లే : ఎమ్మెల్యే

నిజాంపేట్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త
అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం నిజాంపేట్ మునిసిపల్ కోర్పొరేషన్ 7డివిజన్ 191 ఎన్టీఆర్ నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయం 3వ వార్షికోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్యఅతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో శక్తివంతమైన ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని, అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సుజాత, నాయకులు సాంబాశివా రెడ్డి, జలగం చంద్రయ్య శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ ముదిరాజ్, కమిటీ సభ్యులు రామ్ బ్రమ చారీ, కొండా బాబు, రాజు, ఆనంద్, బాలాజీ, నాగేశ్వర్ రావు, 191 ఎన్టీఆర్ నగర్ ప్రెసిడెంట్ రాజేష్, 191 ఎన్టీఆర్ నగర్ మహిళా అధ్యక్షురాలు శోభరణి, సంక్షేమ సంఘం, దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా 'మహాసుదర్శనహోమం'

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:
ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని శ్రీశృంగేరి జగద్గురు మహాసంస్థానము శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం నేత్రపర్వంగా మహాసుదర్శనహోమం' కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయం ధర్మాధికారి కళావిఎస్.జనార్దనమూర్తి, సీఈవో, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ విఆర్‌గౌరీశంకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఈ నెల 15వ తేదీ వరకు జరుగుతాయి. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాలు వరుసగా విష్ణుసహస్రనామ పారాయణాలు, స్వామివారికి అర్చన అనంతరం బాలభోగం, నివేదన అనంతరం మంగళనీరాజనం, మంత్రపుష్పం భక్తులకు తీర్థప్రసాత వితరణ జరిగింది. నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాదగోష్ఠి నిత్యహోమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం విష్ణుసహస్రనామ పారాయణాలు, సంగీత కార్యక్రమం, హోమం, శేషవాహన సేవ, తీర్థప్రసాదగోష్ఠి జరిగింది. గురువారం బ్రహ్మోత్సవాలు చివరి రోజు సందర్భంగా ఉదయం సుప్రభాతం, విష్ణుసహస్ర నామ స్తోత్ర పారాయణాలు, అర్చనలు, నివేద నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాదగోష్ఠి అనంతరం మహాపూర్ణాహుతి కార్యక్రమం ఉంటుంది. అనంతరం కొట్నాల వసంతోత్సవం, చక్రస్నానం, బలిహరణం, సాయంత్రం విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణం, తదుపరి ధ్వజ అవరోహణం, మూగబలి, ద్వాదశ ప్రదక్షిణములు, పవళింపుసేవ, రుత్విక్ సన్మానం ఉంటుంది.

మైలార్‌దేవ్‌పల్లిలో రూ.35 లక్షలతో కళ్యాణ మండపం

కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి,

మైలార్‌దేవ్‌పల్లి,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :
మైలార్‌దేవ్‌పల్లి విలేజ్ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో కొత్తగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం పనులను సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యవేక్ష

నిధుల కేటాయింపులో రాష్ట్రానికి అన్యాయం

ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

నిజాంపేట్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష చూపి నిధుల కేటాయింపులో అన్యాయం చేసినందుకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డితో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు సర్సా రెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మీ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి, వడ్డెర సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షులు, మెడిటేషన్ మాస్టర్ కుంచం రమ, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, జీహెచ్ఎంసీ 8 డివిజన్ల అధ్యక్షులు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఆదిత్యాది నవగ్రహ ప్రతిష్టా కార్యక్రమం

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, ఫిబ్రవరి ప్రభాతవార్తః బన్సీలాల్‌పేట డివిజన్ లోని భోలక్‌పూర్‌లో గల శ్రీమల్లిఖార్జున స్వామి దేవాలయంలో సోమవారం శ్రీ ఆదిత్యాది నవగ్రహ ప్రతిష్టా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమానికి మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. నవగ్రహాల ప్రతిష్ట సందర్భంగా పూజలు నిర్వహించిన అనంతరం తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేయగా, నిర్వహకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, ఆలయ చైర్మన్ శ్రీరాములు, రాజు, మహేష్, లక్ష్మీపతి, ప్రేమ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అసౌకర్యం కలుగకుండా
చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 7వ వార్డు తిరుమలగిరిలో ప్రసిద్ధిగాంచిన సూర్య భగవానుడి దేవాలయంలో రథ సప్తమి వేడుకలు మంగళవారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఆలయ పరిసర ప్రాంతాలను పర్యవేక్షించారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, సీనియర్ కాంగ్రెస్ నేత మురళీ ముదిరాజ్, ఆలయ నిర్వాహకులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నా

బేగంబజార్,ఫిబ్రవరి 3ప్రభాతవార్త: మార్కెట్ రైతులు ,వ్యాపారులకు అనునిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ చైర్మన్ చేగూరి వెంకటరమణపేర్కొన్నారు. ఈమేరకు సిఐటి చైర్మన్ గా ఏడాది పూర్తయిన సందర్భంగా అభినందన సభను నిర్వహించారు. వెంకటరణను బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ, కొండల్‌సాయికృప, బాలాజీ క్యాతం, ఈశ్వరయ్య, శ్రీనివాస్ ఆధ్వరంలో శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రి వ్యాపారం రంగం అభివృద్ధి సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించడమే తన ముఖ్య లక్షణం అన్నారు.

సార్... మా డిమాండ్లు నెరవేర్చండి

-యూనియన్లకు గుర్తింపు ఎన్నికలు నిర్వహించండి
-కమిషనర్ ఇలంబర్తికి మున్సిపల్ సహకారం మజ్దూర్ యూనియన్ వినతి

హైదరాబాద్,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త: దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జిహెచ్ఎంసి కార్మికులు, ఉద్యోగుల సమస్యల నువ్వు పరిష్కరించి, న్యాయబద్ధమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఐఎన్టీయూసీ గుర్తింపు పొందిన మున్సిపల్ సహకార మజ్దూర్ యూనియన్ జిహెచ్ ఎంసి కమిషనర్ ఇలంబర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జిహెచ్ ఎంసి లోని యూనియన్లకు గుర్తింపు ఎన్నికల నిర్వహణ కోసం ఇప్పటికే కార్మిక శాఖ నుంచి అందిన ప్రతిపాదన పై సానుకూలంగా స్పందించాలని కోరారు. దీంతో పాటు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల ప్రమోషన్ల విషయంపై కూడా ప్రత్యేక చొరవ చూపి వారికి పదోన్నతులు కల్పించాలని కోరారు. దుమ్ము ధూళి, రసాయనాల స్ప్రే వంటి ప్రమాదకరమైన వాతావరణంలో విధులు నిర్వహిస్తున్న జిహెచ్ఎంసి పర్మినెంట్ ఉద్యోగులకు ఆరోగ్య భీమాను రూ. 15 లక్షలకు పరిమితిగా పెంచాలని కోరారు. చాలా ఏళ్లుగా జిహెచ్ఎంసినే నమ్ముకొని విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్స్ ఉద్యోగుల జీతాల పెంపును కూడా పరిశీలించాలని ఆయన కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. జిహెచ్ఎంసిలోకి డిప్యూటేషన్ పై వచ్చిన వివిధ విభాగాలు చెందిన అధికారుల్లో చాలామందికి మూడేళ్ల డిప్యూటేషన్ గడువు ముగిసిన ఇంకా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారని, వారిని గుర్తించి వెంటనే వారి మాతృ శాఖకు పంపించాలని ఆదిల్ షరీఫ్ కమిషనర్ ని కోరగా ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ యూనియన్ కార్మికులు ఉద్యోగుల డిమాండ్లు అన్నింటిని కూడా పరిశీలించి సాధ్యమైనంతవరకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ తెలిపారు. ఐఎన్టీయూసీ ఆల్ ఇండియా ప్రెసిడెంట్, రాజ్యసభ మాజీ సభ్యులు జి.సంజీవరెడ్డి ఆదేశాల మేరకు కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన వారిలో స్టేట్ ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ ఆర్ డి చంద్రశేఖర్, జనరల్ సెక్రెటరీ విజయకుమార్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, అడిషనల్ జనరల్ సెక్రెటరీ కే. శివకుమార్ ఉన్నారు.

కమిషనర్‌ను కలిసిన యూనియన్ నేతలు

బిజెపి ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించాలి

కళ్యాణ్‌నగర్ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డి

యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : ప్రజాపాలన చేతకాని బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించాలంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధికారిక యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి పీవీ రవిశేఖర్‌రెడ్డి అన్నారు. నిధుల కేటాయింపులో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిన సందర్భంగా కళ్యాణ్ నగర్ వెంచర్3 చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి కేంద్ర ప్రభుత్వాని వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అదేవిధంగా వినతిపత్రాన్ని అందజేసి వనూత్నమైన తరహాలో తీవ్ర నిరసనను తెలియజేశారు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన తీవ్ర అన్యాయానికి తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించాలని డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రం నుండి గెలిచిన 8 మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు ఉన్నప్పటికి బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగిందని కేందప్రభుత్వం కక్షపూరిత ధోరణిలో వ్యవహరించి నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు.

ఎస్సీవర్గీకరణకు సంపూర్ణ మద్ధతు

అడ్డగుట్ట ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్తాపక అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగ ఈ నెల 7వ తేదీన తల పెట్టనున్న లక్ష డప్పులు, వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయంతం చేసేందుకు విడుదల చేసిన కరపత్రాలను సోమవారం సికింద్రాబాద్ ఎమ్మెల్యే టీ.పద్మారావు గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కల్పించిన ఎస్సీ రిజర్వేషన్లను 59 ఉప కులాలు లబ్దిపొందాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాలన్నారు. ఈ కార్యక్రమానికి తాము సంపూర్ణ మద్ధతు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీని వాస్, బిఆర్ఎస్ యువ నేతలు రామేశ్వర్‌గౌడ్, లింగాని శ్రీనివాస్, పెండెం మనోహర్, అ డ్డగుట్టకు చెందిన ఎమ్మార్పీఎస్ నేతలు జోగు దశరత్ మాదిగ, వేణుగోపాల్ మాదిగ పాల్గొన్నారు.

మన సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు తెలియచేయాలి

తెలంగాణ అడ్వకేట్ జెఎసి స్పీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

ముషీరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: మన సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు తెలియచేయాలనే ఉద్దేశ్యంతో అన్ని పండుగలను ఇంగ్లీష్ యూనియన్ స్కూల్‌లో నిర్వహించటం జరుగుతోందని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్, ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ కరస్పాండెంట్ పులిగారి గోవర్ధ న్‌రెడ్డి తెలిపారు. సోమవారం వసంత పంచమి సందర్భంగా కవాడిగూ డలోని ఇంగ్లీష్‌యూనియన్ స్కూల్ నందు సరస్వతి పూజ ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా వసంత పంచమి విశిష్టత గురించి విద్యార్థులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్ పి.స్వర్ణలత, ఉపాధ్యాయులు మధవి, నర్మద, శాలిని, ప్రసన్న, రత్నప్రభ, మనీష్, భాస్కర్, విజయ్‌కుమార్‌విద్యార్థులు పాల్గొన్నారు.

వసంత పంచమి సందర్భంగా ఇంగ్లీష్‌యూనియన్ స్కూల్‌లో సరస్వతీ పూజ

కేంద్ర ప్రభుత్వ వైఖరితో జాతి సమైఖ్యతకు విఘాతం: కేంద్ర ప్రభుత్వ వైఖరితో జాతి సమైఖ్యతకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని పులిగారి గోవర్ధన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం కవాడిగూడలో విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపిస్తోందని ఆరోపించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం కోరిన 17 వేల కోట్లు అడిగినప్పటికీ కేంద్రం పట్టించుకోవటం లేదని, 9 పాత ఉమ్మడి జిల్లాలకు పెండింగ్‌లో ఉన్న 1,350 కోట్లు, 15వ ఆర్థిక సంఘం రాష్ట్రానికి సిఫారసు చేసిన 2,233 కోట్లు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. దేశ జిడిపిలో 5.1 శాతం ఉన్న తెలంగాణ రాష్ట్రంకు కేవలం 2.1 శాతం ఇవ్వటం ద్వారా కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై ఎంత వివక్షత చూపుతోందో అర్థమవుతోందని విమర్శించారు.

కులగణన సర్వే ఫలితాల్లో తీవ్రమైన గందరగోళం

హైదరాబాద్, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కుల గణన సర్వే ఫలితాల్లో తీవ్రమైన గందరగోళం నెలకొందని బీసీ జనాభా తగ్గించి చూపడంపై తక్షణమే సమగ్ర సమీక్ష జరపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల జనాభా 52గా ఉన్నట్లు పేర్కొనగా, ప్రస్తుత కుల గణనలో బీసీల జనాభా 46.25 గా చూపించడం ఏంటని ప్రశ్నించారు. ఓసి, ఎస్సీ, ఎస్టీ, ముస్లింల జనాభా పెరుగుతుంటే బీసీ జనాభా శాతం మాత్రం తగ్గినట్టు చూపించడం అగ్రకుల నాయకుల కుట్రలో భాగమన్నారు. 2011 తెలంగాణ లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్ర జనాభా 3.7 కోట్లుగా ఉంటే, సర్వేలో 3.54 కోట్ల మందిగా లెక్కించారు, 2011 సెన్సెస్ ప్రకారం తెలంగాణ యావరేజ్ పాపులేషన్ గ్రోత్ 13.5 ,గత లెక్కల ప్రకారం బీసీ జనాభా సుమారు కోటి 84 లక్షలు, తెలంగాణ యావరేజ్ గ్రోత్ రేటు 13 ఆ లెక్కన సుమారుగా 36 లక్షల జనాభా పెరిగి రెండు కోట్ల 20 లక్షల బీసీ కుటుంబాల లెక్కలు రావాలని, కానీ కావాలని తప్పుడు లెక్కలు చూపించి బీసీ జనాభాను కోటి 64 లక్షలకు తగ్గించి చూపించారన్నారు. గతంలో ఓసీల జనాభా 10 లోపే అని చెబుతుండగా, ఓబిసి రిజర్వేషన్స్ కాపాడుకోనెందుకు ఇప్పుడు 15.79గా చూపించారని పది శాతం కంటే తక్కువ ఉన్న ఓసీలు 15 కు పెరిగితే, బీసీల జనాభా శాతం మాత్రం పెరగకుండా ఎలా ఉంటుందని అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీల సంఖ్యను తక్కువగా చూపించి, వారి రాజకీయ హక్కులను, విద్యా ఉద్యోగ రిజర్వేషన్లను దెబ్బతీసేందుకు ప్రభుత్వ కుట్ర పన్నుతుందన్నారు. ఈ సర్వే ఫలితాలను తక్షణమే సమీక్షించి, పూర్తి పారదర్శకతతో నిజమైన గణాంకాలను వెల్లడించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్త బీసీ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈస మావేశంలో నీల వెంకటేశం, వేముల రామకృష్ణ, నందగోపాల్, ఉదయ్, సూర్యనారాయణ, మట్టజయంతి, మని కంఠ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడతున్న గుజ్జసత్యం, నీలవెంకటేశం, వేముల రామకృష్ణ, నందగోపాల్ తదితరులు

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client **H. PARVATHRAJ** has entered into an agreement of sale to purchase all that part and parcel of house property bearing No. 3-2-476, consisting of Ground + 3 upper floors, adm 167.00 sq.yards, or 140.00 sq.meters, situated at Chappal Bazar, Kachiguda, Hyderabad, T.G., from its rightful owner **SMT. D. ANURADHA** W/o M. Ramesh Reddy, aged about 55 years, occ: Service, R/o. H.No:-3-2-493, Chappal Bazar, Kachiguda, Hyderabad, T.G., and has paid substantial amount by way of Advance/Part sale consideration. If any person or persons or any financial institutions having any right, title or interest in the above said property and having any objection for the sale of the same, may contact the undersigned with relevant original documents within **15 days.** Failing which my client shall proceed with the sale transaction and get the sale deed executed and thereafter no claim will be entertained.

A. CHANDRA SHEKAR
ADVOCATE
14-10-151, Lower Dhoolpet, Hyderabad - 500 006.
Cell: 9391301466
6303937822

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, R.R.DISTRICT AT : HAYATH NAGAR
O.S. No. 42 / 2025

Between:
Akash Landge & Another ...Plaintiffs
AND
Omprakash Kamble & Another ...Defendants

TO,
1. Omprakash Kamble, S/o. Kamble Vittal Rao, Age: 45 yrs, Occ: Business, R/o. H.No.5-14-45/7, Plot No.9, Indiranagar, Moula Ali, Ranga Reddy District-500040. **(Defendant No.1)**
2. All Concerned. **(Defendant No.2)**

The above named plaintiffs has filed suit for declaration of legal heirs of **Late Ramesh Landge** in respect of suit schedule property i.e Plot No.9 to an extent of 300 sq.yards in Sy.No. 67 part, situated at Munaganooru Village, Injapur Grampanchayat, Hayathnagar Taluq, Ranga Reddy District and the matter is been posted on **13.02.2025.** If any objections from any person or persons, institutions they may appear on 13.02.2025 at 10.30 am before this Hon'ble Court and submit their objections else the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT//
Sd/- M/S. B. SRINIVASULU, ASMA BEGUM
Associates And Advocates
Office At Flat No.211, Santosh Plaza Apartments, Santoshnagar X Roads, Hyderabad-59, **Cell: 9849097394.**

IN THE COURT OF THE HON'BLE IV ADDL. SENIOR CIVIL JUDGE CUM IV ADDL. CHIEF JUDICIAL MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT : AMANGAL
I.P. No. 36 OF 2021

BETWEEN:
G. Sarika ...Petitioner
And
1. P. Merry Pushpa & others .... Respondents

To,
Karanthi Kumar, S/o. J. Rajalingu, age about 32 Years, Occ: Business, R/o. Plot No. 57, Phase IV Colony, Vanasthalipuram, R.R. District. ...Respondent No.4

Please take notice that whereas the above named petitioner herein has filed above petition i.e. I.P. No. 36 of 2021 against you for seeking for declaring the petitioner as Insolvency and the above said petition is posted to **13.02.2025** for your appearance before the above mentioned court at 10.30 A.M. either through your counsel or in person, if you failed to appear on the said date, the matter will be decided in your absence as per law.

(BY ORDER OF THE COURT)
Sd/- MUNEER BASSHA SHAIKH, SYED QUTUBUDDIN HUSSAIN, T.ASHOK KUMAR, G.VIDYASAGAR, MOHD. BASHEER BAIG, M.A. GAFFAR & M.S. BAIG & SHAIK HUSSAIN AL AMOUDI
ADVOCATES
O/o. 17-9-158, Ground Floor, Firasath Residency, Kurmaguda, Sayeedabad, Hyderabad
Phone: 7013220596
COUNSELS FOR THE PLAINTIFFS

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD
I A No. 3361 OF 2024 IN S.A. No. 209 OF 2021

BETWEEN:
M/s. Folis Allied Care Private Limited, Rep. by its Director Sri. Keshav Ramulu. ...Petitioner/Applicant
And
Indian Overseas Bank, Rep. by its Authorized officer and another ...Respondents/Respondents

To: **Respondents No.2 & 3**
2. Mr. Ramidi Sanjeeva Reddy, S/o. R. Buchi Reddy, Aged About : Major, Gender : Male, Occ: Not Known, R/o. H.No.1-1-269-129-003, Kapra, ECIL, Hyderabad-500 062.
3. Mr. Ramidi Priyatham Sanjeeva Reddy, S/o. R. Sanjeeva Reddy, Aged About : Major, Gender : Male, Occ: Not Known, R/o. H.No. 1-1-269-129-003, Kapra, ECIL, Hyderabad - 500 062.

It is informed to you, that my client above named applicant filed the above IA No. 3361 OF 2024 IN SA No. 209 of 2021 before the Hon'ble Debt's Recovery Tribunal - II, Hyderabad against you and the same was posted on **18.02.2025** and the Hon'bleTribunal directed to serve the notice to you. This is for your information and notice for your appearance. If you do not appear on that day i.e., 18.02.2025 the matter will be decided on merits.

Hence this Notice

G. ESHWAR KUMAR
ADVOCATE
H.No. 2-19-65/1, Street No.14, Kalyanpuri Colony, Uppal, Hyderabad, **CELL: 9959084125**

IN THE COURT OF THE HON'BLE III ADDL DISTRICT JUDGE, RR.D, AT: L.B NAGAR
I.A No. 674 OF 2024 IN O.S No. 273 OF 2020

Between:
Syed Riyazuddin died per LRs and others ...Petitioner/Plaintiff
And
Mumtaz Hussain, and others ...Respondents/Defendants

To,
1. P. Samala, W/o Late Sri Poreddy Ranga Reddy, Aged about 55 Years, Occ: Household,
2. P. Srikanth Reddy, S/o Late Sri Poreddy Ranga Reddy, Aged about 35 years, Occ: Business,
3. P. Sripal Reddy, S/o Late Sri Poreddy Ranga Reddy, Aged about 35 years, Occ: Business,
All Reside at R/H.No. 2-1-92, Upperpally Village, Rajendra Nagar, RR District.

Please take notice that above named petitioner has filed a Petition for U/Sec 5 limitation Act for delay of 1160 days filing of present application to bring LRS of Defendant No.3 from Propose Defendant No.9 to 11 on record. You all may appear on **17th Feb, 2025 at 10.30 A.M** before the aforementioned court, failing which the court will proceed to determine the matter on merits. By the order of the Hon'ble court.

BY ORDER OF THE HON'BLE DISTRICT COURT
Sd/- Mohd Osman Shaheed
Advocate
Office: YWCA lane, Bogulkunta, Abids, Hyd-1, **Res:** 8-13-67/1, Opp. N.P.A Shivrampally Road, R.C.H.S. Colony, Hyd-52
Cell: 9390033484

IN THE COURT OF THE HON'BLE III ADDL DISTRICT JUDGE, RR.D, AT: L.B NAGAR
I.A No. 675 OF 2024 IN O.S No. 273 OF 2020

Between:
Syed Riyazuddin died per LRs and others ...Petitioner/Plaintiff
And
Mumtaz Hussain, and others ...Respondents/Defendants

To,
1. P. Samala, W/o Late Sri Poreddy Ranga Reddy, Aged about 55 Years, Occ: Household,
2. P. Srikanth Reddy, S/o Late Sri Poreddy Ranga Reddy, Aged about 35 years, Occ: Business,
3. P. Sripal Reddy, S/o Late Sri Poreddy Ranga Reddy, Aged about 35 years, Occ: Business,
All Reside at R/H.No. 2-1-92, Upperpally Village, Rajendra Nagar, RR District.

Please take notice that above named petitioner has filed a Petition for L.R. Petition Implead Petition Cum Consequential amendment of present application to bring LRS of Defendant No.3 from Propose Defendant No.9 to 11 on record in I.A. No.675 of 2024 in O.S.No. 273 of 2020. You all may appear on **17th Feb, 2025 at 10.30 A.M** before the aforementioned court, failing which the court will proceed to determine the matter on merits. By the order of the Hon'ble court.

BY ORDER OF THE HON'BLE DISTRICT COURT
Sd/- Mohd Osman Shaheed
Advocate
Office: YWCA lane, Bogulkunta, Abids, Hyd-1, **Res:** 8-13-67/1, Opp. N.P.A Shivrampally Road, R.C.H.S. Colony, Hyd-52
Cell: 9390033484

IN THE COURT OF THE HON'BLE III ADDL DISTRICT JUDGE, RR.D, AT: L.B NAGAR
I.A No. 672 OF 2024 IN O.S No. 273 OF 2020

Between:
Syed Riyazuddin died per LRs and others ...Petitioner/Plaintiff
And
Mumtaz Hussain, and others ...Respondents/Defendants

To,
M/S Zoltan Infira Developers Pvt Ltd., Rep By its Director Mr. Mohd Khiyam Sameer, S/o Mohd Nizamuddin, aged about 34 Yrs, Occ: Business, R/o 6-9-89, 2nd Floor, Pillar No.270, Shivrampally Village, Rajendra Nagar Mandal, RR District.

Please take notice that above named petitioner has filed a Petition for Impaled Petition for Propose Respondent No.12 in the present suit as Defendant No.12, in array of Defendants I.A. No.672 of 2024 in O.S.No. 273 of 2020. You all may appear on **17th Feb, 2025 at 10.30 A.M** before the aforementioned court, failing which the court will proceed to determine the matter on merits. By the order of the Hon'ble court.

BY ORDER OF THE HON'BLE DISTRICT COURT
Sd/- Mohd Osman Shaheed
Advocate
Office: YWCA lane, Bogulkunta, Abids, Hyd-1, **Res:** 8-13-67/1, Opp. N.P.A Shivrampally Road, R.C.H.S. Colony, Hyd-52
Cell: 9390033484

IN THE COURT OF THE HON'BLE III ADDL DISTRICT JUDGE, RR.D, AT: L.B NAGAR
I.A No. 673 OF 2024 IN O.S No. 273 OF 2020

Between:
Syed Riyazuddin died per LRs and others ...Petitioner/Plaintiff
And
Mumtaz Hussain, and others ...Respondents/Defendants

To,
1. P. Samala, W/o Late Sri Poreddy Ranga Reddy, Aged about 55 Years, Occ: Household,
2. P. Srikanth Reddy, S/o Late Sri Poreddy Ranga Reddy, Aged about 35 years, Occ: Business,
3. P. Sripal Reddy, S/o Late Sri Poreddy Ranga Reddy, Aged about 35 years, Occ: Business,
All Reside at R/H.No. 2-1-92, Upperpally Village, Rajendra Nagar, RR District.

Please take notice that above named petitioner has filed a Petition for Set side abatement for delay of 1100 days filing of present application to set side abatement the respondent No.9 to 11 being LRS of Defendant No.3 in I.A. No.673 of 2024 in O.S.No. 273 of 2020. You all may appear on **17th Feb, 2025 at 10.30 A.M** before the aforementioned court, failing which the court will proceed to determine the matter on merits. By the order of the Hon'ble court.

BY ORDER OF THE HON'BLE DISTRICT COURT
Sd/- Mohd Osman Shaheed
Advocate
Office: YWCA lane, Bogulkunta, Abids, Hyd-1, **Res:** 8-13-67/1, Opp. N.P.A Shivrampally Road, R.C.H.S. Colony, Hyd-52
Cell: 9390033484

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే కంటోన్మెంట్ అభివృద్ధి : రామకృష్ణ

కంటోన్మెంట్,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ప్రజలకు మాట ఇస్తే తప్పని సరిగా నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామకృష్ణ తెలిపారు. సోమవారం 2వ వార్డు ఇందిరమ్మ నగర్, పోచమ్మ ఆలయం పరిసర ప్రాంతాల్లో లక్షలాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్.కె. మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో, కేంద్ర ప్రభుత్వ నిధుల తోనే కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాలో ్ల అభివృద్ధి పనులు జరుగుతున్నా యన్నారు. రాష్ట్ర ప్రభు త్వం కంటోన్మెంట్‌పై సవతి ప్రేమ చూపుతుం తన్నారు. ఈ కార్యక్ర మంలో 2వ వారు బిజెపి అధ్యక్షులు శ్రావన్ కుమార్, నాయకులు మాదరపు అశోక్, రేఖ, శ్యామ్, జై యాదవ్, ప్రశాంత్, జహింగీర్ తదితరులు పాల్గొన్నారు.

2వ వార్డు ఇందిరమ్మ నగర్‌లో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న బోర్డు మెంబర్ రామక్రిష్ణ తదితరులు

రాష్ట్రాభివృద్ధిలో లెక్చరర్స్ తమ పాత్రను అందించాలి

సైఫాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: తెలంగాణ లెక్చరర్స్ ఫోరం (టిఎల్ఎఫ్) రూపొందించిన నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సోమవారం నాడిక్కడ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్రను పోషిం చిన టిఎల్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కూడా మీవంతు పాత్రను అందించాలని ఫోరం ప్రతిని ధులకు సూచించారు. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.యు.సిద్ధేశ్వర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డా.యాదయ్య, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పట్లోల తిరుపతిరెడ్డి, నాయకు లు ఎండి పర్వేజ్, రఘురాంరెడ్డి, బాబులాల్ తదితరులు స్పీకర్‌ను ఘనంగా సత్కరించారు.

టిఎల్ఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**BEFORE TH

తెలంగాణకు నిధులు కేటాయించాలి

మల్కాజిగిరి ఫిబ్రవరి3,ప్రభాతవార్త : కేంద్ర బడ్జెట్లో తెలంగాణపై వివక్ష చూపి నిధుల కేటాయింపులు అన్యాయం చేసినందుకు నిరసనగా టి పి సి సి ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు ఆదేశానుసారం మల్కాజ్గిరి ఆనంద్ బాగ్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ నిరసన తెలిపారు. ఈసందర్భంగా తెలంగాణకు సరైన విధంగా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్ జితేంద్రనాథ్ నాయకులు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,సతీష్ కుమార్, బి కే శ్రీనివాస్ లక్ష్మీకాంత్ రెడ్డి గుండా నిరంజన్, రాందాస్ సంతోష్ ముదిరాజ్ డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్ వైనాల ప్రవీణ్ వినోద్ యాదవ్ ఉమేష్ సింగ్ పంజాబ్ శ్రీనివాస్ యాదవ్ సయ్యద్ మబ్బు బాబు సత్యనారాయణ శ్రీరామ్ కన్నా ఇస్తారీ, చెన్నారెడ్డి కన్నెమల్ల నాగరాజు ప్రభ, శారద, ఆశా, అర్వరాజు, ప్రసాద్ యాదవ్, వెంకటేశ్వరరావు బాలరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సుజాత నాయక్

వనస్థలిపురం. ఫిబ్రవరి.3.ప్రభాతవార్త : హస్తినాపురం డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని కార్పొరేటర్ బానోతు సుజాత నాయక అన్నారు. డివిజన్ పరిధిలోని శ్రీ రమణ కాలనీలో జిహెచ్ఎంసి నిధులు నుండి 20 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అధికారులతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కోలనీలో మిగిలి ఉన్న మిగతా రోడ్లను సైతం త్వరలో నిర్మించనున్నట్లు తెలిపారు కాలనీలో ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సూదిని వెంకటేశ్వర్ రెడ్డి కాంతారెడ్డి శ్రీకాంత్ రెడ్డి రాము మమతా మల్లేష్ గౌడ్ మురళి గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ఆలయ బ్రహ్మోత్సవాలు

మల్కాజిగిరి ఫిబ్రవరి3,ప్రభాతవార్త : ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఉప్పరిగుడాలోని విజయ గణపతి ఆలయ లో ఆలయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం నిర్మించి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, మరియు ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ తోపాటు ఉమేష్ సింగ్, బుచ్చి రాములు,అమరేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణకు ఉచిత వైద్య పరీక్షలు దోహదం

విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మలక్ పేట ,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య పరీక్షలు దోహదపడతాయని అవంతి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ అప్పారావు పేర్కొన్నారు. అవంతి డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక ఆరోగ్య శిబిరం కార్యక్రమంలో భాగంగా దిల్ షుక్ నగర్ లోని కళాశాల ఆవరణలో అపోలో, ఫోర్డ్ డెంటల్ ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రిన్సిపాల్ అప్పారావు, అపోలో వైద్యులు అమైరా, లోకేశ్వరి, ఫోడ్ డెంటల్ ఆసుపత్రి వైద్యులు స్ఫూర్తి, దీపలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అప్పారావు మాట్లాడుతూ వైద్య శిబిరంలో కంటి, దంత పరీక్షలు, ఇసిజి తదితర వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించడం జరిగిందని వివరించారు. ప్రాథమిక వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల దీర్ఘకాలిక రోగాల బారిన పడకుండా ఆరోగ్యాన్ని సంరక్షించుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల నిర్వహణ అధికారి మోహన్ రావు ,ఎంబీఏ హెచ్ఓడి రేణుక, ఎంసీఏ హెచ్ ఓడి నవీన్ చంద్ర లతోపాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బడ్జెట్ 2025పై విద్యార్థులకు అవగాహన సదస్సు

సదస్సులో మాట్లాడుతున్న నర్సింగమ్

హయత్‌నగర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: హయత్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం యూనియన్ బడ్జెట్ 2025పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫెలోఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్ నర్సింగమ్ మాట్లాడుతూ... ప్రస్తుత బడ్జెట్ వేతన జీవులకు ఊరటనిచ్చిందని, రైతు రుణ అవకాశాలను పెంచిందని తెలిపారు. ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ప్రజా సంక్షేమ బడ్జెట్‌గా అభివర్ణించారు. బడ్జెట్‌లో ఆయా రంగాలకు కేటాయింపులు, ఆదాయం, పన్నుల స్లాబ్ విధానం, వికాసితభారత్ గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.సురేష్‌బాబు, సమన్వయకర్త డా.సుబ్రమణ్యం, అధ్యాపకులు శ్రీనివాస్‌రెడ్డి, ఇందిర, డా.గీత, డా.శారదాదేవి, డా.రమాదేవి పాల్గొన్నారు.

వసంత పంచమిని పురస్కరించుకొని అంబా భవాని ఆలయంలో విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్‌ల పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

వనస్థలిపురం భక్త సమాజం మరియు శ్రీ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకల దృశ్యం



వసంత పంచమి సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి సుమిత దంపతులు

రామంతాపూర్‌లో సరస్వతి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఉత్సవ సమితి నేతలు, పార్టీ నాయకులు

వసంత పంచమి సందర్భంగాచిన్నారికి అక్షరాభ్యాసం చేయిస్తున్న లార్డ్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

ఘనంగా వసంత పంచమి వేడుకలు

ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి : జోనల్ కమిషనర్ వెంకన్న

మలక్ పేట ,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: స్థానిక సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని బస్తీ, కాలనీల వాసులందరూ సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ యంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న పేర్కొన్నారు. జోనల్ కమిషనర్ వెంకన్న పర్యవేక్షణ లో చాంద్రాయణ గుట్ట జోనల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమం లో ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు అందలేదని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ... ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు స్థానికంగా నెలకొన్న సమస్యలపై ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదులను పరిశీలించి వాటి పరిష్కరానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటి వరకు తమకు అందిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో

జోనల్ కమిషనర్ వెంకన్నకు వినతిపత్రం సమర్పిస్తున్న రజక సంఘం అధ్యక్షుడు నరసింహ

పరిశీలించి పరిష్కరించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ శైలజ, ఎస్ఇ మహేశ్వర్ రెడ్డి, వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఏయంసీ రాజారావు, టౌన్ ప్లానింగ్ జోనల్ సీ. పీ మహమ్మద్ అబ్దుల్ మాజీద్, ఎలక్ట్రికల్ ఇఇ రామారావు , బిల్ కలెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేస్తాం దళారీ వ్యవస్థను అరికడతాం :చిలుక

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: రైతు బజార్లలో రైతులకు అధిక ప్రాధాన్యత ఇస్తామని, రైతులకు వినియోగదారులకు నష్టం కలగనివ్వమని, దళారి వ్యవస్థకు చెక్ పెడతామని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు.గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కొత్తపేట రైతుబజార్‌ను సందర్శించి రైతు సమస్యలను అడిగి తెలుసుకుని రైతుబజారుకు వచ్చే వినియోగదారుల అభిప్రాయాలను మార్కెట్ కమిటీ పాలకవర్గం తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబజార్లలో దళారీ వ్యవస్థకు ప్రమేయం లేదని, స్టాల్స్ ఉన్న రైతులు పండించిన పంటను నేరుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతుబజార్లలో వినియోగదారులకు అధికారులు సూచించిన ధరలకు నాణ్యమైన కూరగాయలను ఇవ్వాలని సూచించారు. రైతుబజార్‌లోని రైతులు, వినియోగదారుల అభిప్రాయాలు కూడా తెలుసుకున్నామన్నారు. కొత్తపేట రైతుబజార్ ఎదురుగా రైతులకు నష్టం కలిగేలా సాయంత్రం వేళలో కొంత మంది దళారులు కూరగాయలు అమ్ముతున్న విషయం

రైతుబజార్‌ను సందర్శించిన మార్కెట్ కమిటీ సభ్యులు

రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. దళారి వ్యవస్థను పూర్తిగా నిర్మూలిస్తామని తెలిపారు. రైతులకు, వినియోగదారులకు ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ భాస్కరాచారి, సబ్యులు బండి మధుసూదన్‌రావు, పన్యాల జైపాల్‌రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్, చెన్‌రెడ్డి రఘుపతిరెడ్డి, దొమలపల్లి అంజయ్య, ఎస్‌జిఎస్ శ్రీనివాస్, రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ స్రవంతి, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వేసవిలో విద్యుత్ సమస్యలు రాకుండా ప్రత్యేక కార్యాచరణ : ఏడిఈ రామ్మూర్తి

కుషాయిగూడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతోపాటు విద్యుత్తు అంతరాయం కలగకుండా ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేసి తక్షణం అమలు జరుపుతున్నామని సైనిక్పురి విద్యుత్ ఏడిఈ రామ్మూర్తి పేర్కొన్నారు. రాబోయే వేసవిలో వచ్చే విద్యుత్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని వాటిని అధిగమించి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి సమ్మర్ యాక్షన్ ప్లాన్ కార్యాచరణకు శ్రీకారం చుట్టిన క్రమంలో అట్టి కార్యాచరణను విజయవంతం చేసేందుకుగాను రాధిక చౌరస్తాలో గల ఏడిఈ కార్యాలయంలో ఏడిఈ రామ్మూర్తి అధ్యక్షతన కుషాయిగూడ, యాప్రాల్ ,సైనిక్పురి ఏఈలతో సబ్‌స్టేషన్ల ఏఈలతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్లో అమలు జరుపనున్న కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏడిఈ రామ్మూర్తి మాట్లాడుతూ వేసవిలో సహజంగా విద్యుత్ వినియోగం పెరుగుతున్న కారణంగా పెరగనున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని అధిగమించడానికి గాను ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా కొత్త డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయనున్నట్లు, ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ సైతం పెంచనున్నట్లు, కొత్త విద్యుత్ లైన్లను నిర్మించనున్నట్లు గతంలో ఉన్న విద్యుత్ లైన్లను సైతం మరమ్మతు చేయనున్నట్లు కొత్తగా ఏబి స్విచ్‌లను అమర్చనున్నట్లు ఆయన తెలిపారు విద్యుత్ సమస్య ఉంటే కుషాయిగూడ పరిధిలోని వినియోగదారులు 9490153550. యాప్రాల్ ప్రాంతంలోని వారు 949015355, సైనిక్పురి ప్రాంతంలోని వారు 949015354 నెంబర్లకు ఫిర్యాదు చేసి తమ సమస్యలను తెలపాలన్నారు. గతంలో కంటే భిన్నంగా విద్యుత్తు సమస్యలను మెరుగుపరిచే క్రమంలో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఏఈ రామకృష్ణ, సైనిక్పురి ఏఈ సత్యనారాయణ, యాప్రాల్ ఏఈ లక్ష్మిబాయి తదితరులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ ఏడిఈ రామ్మూర్తి

స్మశానవాటికలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

ముస్లిం స్మశావావాటికలో సమస్యలు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : చిలుకానగర్‌లోని ముస్లిం స్మశానవాటికలో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం చిలుకానగర్‌లోని ముస్లిం స్మశానవాటికను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ స్మశానవాటికలో సిసి రోడ్డు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, చుట్టూ వీధిదీపాలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేకంగా హైమాస్ట్ వీధిదీపాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇ వినీల్‌గౌడ్, ఎఇ వినీత్‌రావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, మైనార్టీ సెల్ నేతలు అబ్బుబాయ్, ఇర్షద్‌ఖాన్, మక్బూల్, మౌసిన్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీరు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని వినతి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: డివిజన్ పరిధిలో అనేక కాలనీలలో మంచినీరు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు. జలమండలి ఎండి అశోక్‌రెడ్డిని సోమవారం కార్పొరేటర్ కలిసి డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామాంజనేయులు కాలనీ, నరసింహస్వామికాలనీ ఫేస్2, సాయి సప్తగిరికాలనీ, శ్రీనివాసకాలనీ, ఇతర కాలనీలకు డ్రైనేజీలైన్ మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.

జై భీమ్ పాదుపు సంఘం నూతన భవనం ప్రారంభం

సబితా ఇంద్రారెడ్డితో జై భీమ్ పొదుపు సంఘం సభ్యులు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరామకాలనీలో జై భీమ్ పొదుపు సంఘం నూతన భవన ప్రారంభోత్సవం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి పొదుపు సంఘం సభ్యులతో కలిసి నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పొదుపు సంఘాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపోతున్న సభ్యులను ఆమె అభినందించారు. ఈ మేరకు ఆమె సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ మాజీ మేయర్ దంపతులకు ఆత్మీయ సన్మానం

సరూర్‌నగర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా ఐదేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకొన్న తాజా మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిని ఆమె స్వంత డివిజన్ 31కు చెందిన శ్రీ సాయి బాలాజీ హోమ్స్ ఫేస్-1 కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆమెతో పాటు ఆమె భర్త మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డిని సత్కరించారు. ఐదేళ్ళ పాటు మేయర్‌గా, కార్పొరేటర్‌గా సేవలందించినందుకు కేకును కట్ చేయించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రజావాణి లో మల్కాజిగిరి కార్పొరేటర్ ఫిర్యాదు

మల్కాజిగిరి ఫిబ్రవరి3,ప్రభాతవార్త : మల్కాజిగిరి మున్సిపల్ ఆఫీస్ లో జరిగిన ప్రజా వాణి కార్యక్రమం లో మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొని పెండింగ్ లో ఉన్న పలు ఇంజనీరింగ్ పనులను వెంటనే చెయ్యాలని డిమాండ్ చేశారు.ఆస్తి వివరాల్లో అనేక మంది పేర్లు సరిగ్గా ఉండక ఇబ్బంది పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకు రావడం జరిగింది. కొంత మంది సిబ్బంది ఉద్దేశ పూర్వకంగా రోహింగ్యలకు, ముస్లిం లకు ఇక్కడ ఓటు హక్కు కల్పించే ప్రయత్నం చేస్తున్నారని, ఈ విషయం పై విచారణ చేయించాలని కోరారు.అదే విధంగా సఫిలగూడ ట్యాంక్ బండ్ పైన నూతన టాయిలెట్స్ నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఇంజనీరింగ్, శానిటైజషన్, హార్టికల్చర్ విభాగం అధికారులు, రవి, నందు యాదవ్, అనిత, కౌశిక్, నాగరాజ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సదుపాయాలను కల్పించి సమస్యలు లేకుండా చూస్తాం: కొప్పుల నర్సింహారెడ్డి

సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

హయత్‌నగర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డివిజన్‌లోని చివరి కాలనీవరకు సీసీరోడ్లను వేయిస్తున్నానని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని దుర్గానగర్, విష్ణునగర్, శివంహిల్స్, ప్రగతినగర్, ప్రియదర్శిని కాలనీవరకు 23 లక్షల రూపాయలతో ఏర్పాటుచేయనున్న సీసీరోడ్డుకు ఆయన సోమవారం ఆయా కాలనీల ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... గత కార్పొరేటర్ హయాంలో ప్రస్తుత రోడ్డును ఏర్పాటుచేయాలని ఎన్నిసార్లు కోరినా అనేక కారణాలు చెబుతూ రోడ్డును వేయించలేదన్నారు. ఎన్నికల సమయంలో కాలనీల్లో తిరిగినపుడు విష్ణునగర్ నుంచి శివంహిల్స్ మీదుగా ప్రగతినగర్ వరకు సీసీరోడ్డును వేయించాలని కాలనీవాసులు కోరారన్నారు. అప్పటి హామీ మేరకు స్వయంగా ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్‌ను తీసుకువచ్చి పరిస్థితిని చూపి కాలనీవాసుల సౌకర్యార్థం సీసీరోడ్డును మంజూరు చేయించినట్లు వివరించారు. శివారు కాలనీలు పెరుగుతున్నాయని అక్కడ నివాసముండే ప్రజలకు కనీస సదుపాయాలను కల్పించి ఇబ్బందులు లేకుండా చూస్తానన్నారు. అనంతరం కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు కార్పొరేటర్‌ను శాలువతో సన్మానించారు.

జ్ఞానసరస్వతి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని సన్మానిస్తున్న దేవాలయం ప్రతినిధులు

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: ఆర్కేపురం డివిజన్ టెలిఫోన్‌కాలనీ రోడ్డునం 1లోని జ్ఞానసరస్వతి దేవాలయ స్థాపించి పుష్కరకాలం అయినా సందర్భంగా దేవాలయంలో కాలనీ అసోసియేషన్, దేవాలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పుష్కర కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పటోళ్ల సబితాఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సబ్యులు ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయాచితం శ్రీధర్, నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి అరవింద్‌శర్మ, డివిజన్ అధ్యక్షుడు నగేష్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల శేఖర్, కొంద్రు శ్రీనివాస్, సాజీద్, శ్యామ్‌గుప్తా, స్వప్నరెడ్డి, అనురాధ, దేవాలయ చైర్మన్ వరప్రసాద్, సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి రాములు, కాలనీ సబ్యులు సంజీవరెడ్డి, అరవింద్‌కుమార్, లక్ష్మయ్య, రమణ, వాసవి, కరుణ, సృజన తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు నోటు పుస్తకాల పంపిణీ

సైదాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: వసంతపంచమి సందర్భంగా సైదాబాద్ డివిజన్‌లో గల అంగన్‌వాడి పాఠశాలల్లోని చిన్నారులకు కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి పలకలు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొత్తకాపు అరుణ మాట్లాడుతూ జ్ఞాన ప్రధాత అయిన శ్రీ సరస్వతి మాత కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలన్నారు. వసంతపంచమి రోజున అక్షరాభ్యాసం చేయిస్తే చిన్నారులపై అమ్మవారి కరుణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సూరజ్, చంద్రయ్య, రాజారామ్, రాజేష్, శ్రీను, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫేజ్ 1 అధ్యక్షుడిగా జైపాల్‌రెడ్డి

సైదాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫేజ్ 1 నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా జైపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా సునీల్, కార్యదర్శిగా గోల్డ్ శ్రీను, సంయుక్త కార్యదర్శిగా షేక్ యూనస్, కోశాధికారిగా నర్సింహారెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

సమాజానికి మంచి సందేశం ఇచ్చే చిత్రాలు తీయాలి

: చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ శివకుమార్

ఆర్‌పి పట్నాయక్‌ను సన్మానిస్తున్ననూ పరింటెండెంట్ శివకుమార్

సైదాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: సమాజానికి మంచి సందేశం ఇచ్చే చిత్రాలు తీయాలని చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ శివకుమార్ అన్నారు. ప్రముఖ సంగీత దర్శకులు ఆర్‌పి పట్నాయక్ సోమవారంనసూపరింటెండెంట్ శివకుమార్‌ను కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమాలు ప్రజలకు మంచి సందేశం ఇచ్చేలా ఉండాలన్నారు. అవినీతిపై బ్రోకర్‌లాంటి సినిమాలు తీసిన ఆర్‌పి పట్నాయక్ రాబోయే రోజుల్లో మరిన్ని మంచి చిత్రాలు తీయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటి కరప్షన్ సంస్థ పౌండర్ పట్నాటి రాజేంద్ర, గౌతమ్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐదు ఎకరాల భూమి కేటాయించాలి

మేడ్చల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్లు రజితరెడ్డి, స్వర్ణరాజ్, శ్రీదేవి తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భగాయత్‌లో ఐదు ఎకరాల భూమి కేటాయించేందుకు సిఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్లు ఎం.రజితరెడ్డి, స్వర్ణరాజ్, బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. ఈ మేరక